

ఒక రోజు ఆఫీసులో పనిచేస్తున్నాను. ఆ లెక్కలూ, డొక్కలూచేస్తూ తలనొప్పి విపరీతంగా వచ్చింది దాంతో మా మేనేజర్ని శలవడిగాను ఏ వంకనున్నాడోగాని వెంటనే శలవు మంజూరు చేశాడు

నేను పడుకుందామని గబగిబా అడ్డదారిని ఇంటికి బయలుదేరాను నాతల చెడ్డబాధ పెడుతోంది. మెదనరాలు లాక్కుపోతున్నాయి. ఇంతట్లో నా కళ్లు ఒక పెట్టెమీద పడ్డాయి. అది రోడ్డుమీద పడిఉంది. దాన్ని తీశాను. చుట్టుపట్ల ఎవరూ నడవటంలేదు అది చాలా చిన్నపెట్టె జేబులో పట్టేంతవుంది ఎవడూ దాని విప్పలేదు, నేను నాలుగు వేపులా చూచి, ఆ పెట్టె జేబులో వేసుకుని యింటికి వచ్చాను.

అది చూస్తూనే నాతలనొప్పి, నా మెదనొప్పి ఏమైపోయాయో తెలియదు తలుపు తడుపుతడుతూనే మా అవిడ తలుపు తీసింది,

నేను పార్సిల్ కనిపించకుండా జేబు కడ్డంగా చెయ్యిపెట్టుకుని తిన్నగా నా గదిలో డ్రాయర్లో పెట్టి తలుపు తాళం వేశాను. ఏమంటే అప్పుడు పిల్లలిద్దరూ స్కూళ్ళకి వెళ్లారు. అంచేత అది అందరూ వచ్చాక యిప్పి, అందులో ఉన్నవస్తువేదో చూచి ఆలోచిద్దామని నా ఆలోచన.

నేను నిద్రపట్టడంకోసమని పడుకున్నానుగాని నా ఆలోచనంతా ఆ ప్యాకేజీ పెట్టెమీదే ఉంది. అందులో ఒక వాచీ ఏమన్నా ఉంటుందా? అవును, కావచ్చు. నేనాఫీసు కెళ్ళడానికి టైం తెలియక యిబ్బంది పడుతోంది. ఇంతట్లోకే ఓ కునుకు పట్టింది

నేను లేచే సరికి అయిదయింది. నేను వెంటనే మొహం కడుక్కొని, కాఫీతాగి, తలదువ్వుకునేంతలో మా అబ్బాయి రామం, అమ్మాయి పద్మా స్కూలునించి వచ్చారు. నన్ను చూస్తూనే నా దగ్గిరికివచ్చి, "ఏం తెచ్చారు నాన్నా? చాక్లెట్ ఉందా"? అన్నారు.

నేను"మీరు ఓవల్టీన్ తాగిరండి, చెబుతాను అన్నాను. రామం మారాంచేస్తూ, "నాకు కాఫీ కావాలి ఓవల్టీన్ వద్దు."అన్నాడు సాధారణంగా వాళ్ళని ఏది చెయ్యొద్దంటామో, అదే చెయ్యాలని చిన్నపిల్లలు ఏడుస్తుండడం సహజమేగా!

నేను, "మీరు ఓవల్టీన్ తాగితేనేగాని మీకు ఆ పెట్టె చూపించను." అన్నాను.

వాళ్లు ఉత్సాహంగా, "ఏం పెట్టె?" అని అడిగారు.

"ఉందిలే ఒకపెట్టె, మనం అంతా కూచుని అది ఇప్పి చూద్దాం. అందులో ఏముందో," అన్నాను.

"ఇప్పుడే చూపిస్తేగాని వీల్లేదు " అని వాళ్లిద్దరూ చొక్కా పుచ్చుకు లాగడం ఆరంభించారు.

నా కోపం వచ్చింది. వీళ్ళకి మరీ గారాం ఎక్కువై పోతోందని.

ఇదుగో, మీకు వెంటనే ఓవల్టీన్ తాగి వొస్తేనే గాని చూపించను. వెళ్ళండి బలే గమ్మత్తు పెట్టె ఉంది," అన్నాను.

పైకి అలా అన్నానే గాని నాకు మనస్సులో ఎంతో ఉబలాటంగా ఉంది అది చూద్దామని.

ఈ మాటలు విందోలేదో మా ఆవిడ వాళ్ళకి గబగబా ఓవల్టీన్ యిచ్చి, పరిగెత్తుకుంటూవచ్చి, చావిట్లో చాప వేసింది. పిల్లలు ఇంతకుముందు ఓవల్టీన్ తాగడానికి ఎంతో మారాం చేస్తున్నా ఈ సారి ఒక్క గుటకలో ఓవల్టీన్ తాగేసి పరిగెత్తుకొచ్చాను. మేం నలుగురమూ గుండ్రంగా కూర్చున్నాము.

అందరికీ కనిపించడానికని నేను లేచి నించుని స్క్రూ డ్రైవరుతోటి పై డిప్పతీశాను అందులో ఒక తెల్లటి కాగితం చుట్టిన ఉండ ఒకటి ఉంది.

మా ఆవిడ గబగబా లేచి నించుని ఆ కాగితపు బంతి ముట్టుకు చూసింది. నేను వెంటనే "నువ్వు ఏ చోట్లో కూచో గోలచెయ్యకు" అని గదమాయించాను.

నేను పై కాగితాన్ని తీశాను. తీస్తే లోపల మరొక కాగితపు బంతి కనిపించింది.

మా ఆవిడ ఉత్సాహంగా, "పాపం, ఎవరో అమ్మాయి పారేసుకుని ఉంటుంది" అంది.

"ఆఁ ఇంకోబంతి! అందులో ఎంచక్కా ఒక చిన్న సైలుబండి ఉంటుంది. అది నాకే అచ్చంగా," అంది పద్మ తప్పట్లుకొడుతూ.

"నీ మొహం! నీ కిస్తా నేమిటి? అది ఒక అబ్బాయి పారేసుకున్నాడు అమ్మాయి పారేసుకోలేదు. అంచేత అది నాదే. కాదు నాన్నా?" అన్నాడు నన్ను చూస్తూ.

నేను వాళ్ళని ఊరుకోబెట్టి మళ్ళా ఆ కాగిత పొరని ఊడదీశాను. ఈసారి అందులో ఒక నీలం కాగితపు ఉండ ఉంది.

మా ఆవిడ సంతోషంగా, "అది ఏదో మంచి హారమలే ఉంది, ఏ ముత్యాలహారమో, ఏ బంగా

—: పతీధర్మం :—



" అబ్బాయ్! నీ పెళ్ళాం నూతిలోపడితే - నీళ్లుతీసుకెడుతున్నా వెంగుకు బాబూ !!!!

" అయ్యగారూ! అది ఆత్మహత్య చేసుకోడానికని నూతిలోకి దిగిందండి- తీరా అందులో ఒకచుక్క నీరైనా లేదు. .భార్య ఆశయాన్ని కాపాడ్డం పతీధర్మం కదాండి... అందుకోసం నూతిని నీటితో నింపుదామని ..''

రపు నెక్లెసో లేకపోతే యింత జాగ్రత్తగా ప్యాక్ చెయ్యరు" అంది.

"నాన్నా, అది ఎవడూ అడక్కపోతే మనమే తీసేసుకుందాం." అంది పద్మ.

"అడిగినా మనమే తీసుకుందాం" అన్నాడు రామం గడుసుగా.

నేను మళ్ళా ఆ నీలం కాగితం పొర ఊడదీశాను అందులో మళ్ళా ఒక ఎర్రకాగిత పొర ఉంది

"ఏమండోయ్, విచిత్రంగా ఉందే! ద్రౌపది చీరల్లాగ ఎంతయినా తరగకుండా ఉందే!" అంది మా ఆవిడ,

"నాన్నా, అచ్చంగా ఉల్లిపాయలా ఉంది," అందీ పద్మ రంగుకాగితాల్ని ఏరుకొంటూ

నేను పొరలు ఒక్కొక్కటే ఊడదీస్తున్నాను

....అయిదు....ఆరు....ఏడు....పది .. పొరలు తీశాను.

చివరికి ఒక సిల్కుగుడ్డ కనిపించింది. అది చుట్టూ కుట్టేసి ఉంది. అందులో ఏదో సన్నగా, మెత్తగా తగుల్తోంది.

"ఇదే ఆఖరి పొర అయివుంటుంది" అన్నా నేను ఒడ్డు చివరికి చేరుకున్న వాడిలాగ నిట్టూర్పు విడుస్తూ.

"ఏదీ పమ్మల్ని ముట్టుకోనియ్యండి! ముట్టుకుని అది ఏదో చెబుతాం" అని రామం ముట్టుకున్నాడు. పద్మ వాడిచేతులోంచి లాక్కుని ముట్టుకుంది. ఎంతసేపటికీ వాళ్ళకి తెలియలేదు.

"బొమ్మకాదు" అన్నాడు రామం నిరాశగా. తర్వాత మా ఆవిడ ముట్టుకుంది పదినిమిషాల సేపు వాసన చూసింది; బరువు చూసింది. చివరికి నిరాశగా, "ఇందులో నెక్‌లెస్ లేదు బరువుగానూ లేదు, గట్టిగానూ లేదు." అంది.

చివరికి అరగంటకి మళ్లా అది నాచేతుల్లోకి వచ్చింది. వాచీ కాదు! మరది ఏమిటో నాకు తోచలేదు.

నేను మెల్లిగా బ్లేడుతో అతుట్లు విప్పి ఆగుడ్డ విడదీశాను. యింతట్లో ఏదో నల్లటివస్తువు అందులోంచి ఎగిరి కిందపడింది.

పద్మా, రామం, మా ఆవిడా, చివరికి నేనూ కూడా దానికోసరం పరిగెత్తాం. అదేదో చూశాక అందరమూ కూడా యిల్లెగిరి పోయేట్టు ఒకటే నవ్వడం.

నవ్వి, నవ్వి చివరికి మా ఆవిడ అంది. "సరే గాని, ఎవరండీ, యిందులో జుట్టుపెట్టిన వాడు?"

"పిచ్చివాడు కావును." అన్నాడు రామం,

నేను క్షణం ఆలోచించి, "ఒక ప్రియుడి జ్ఞాపక చిహ్నం కావును!" అన్నాను నవ్వుకున్నాం. అదేదో తెలియకపోయినా, పద్మా, రామం గట్టిగా నవ్వారు.

మా ఆవిడ "జుట్టంటే జ్ఞాపకం వచ్చింది. మన పెళ్ళికి ముందు నాకు మోకాళ్ళదాకా జడ వుండేది..." అని చెప్పుతోంది.

నేనందుకుని, "అయితే యిప్పుడు లేదా ఏమిటి?" అన్నా.

"అబ్బ! విందురూ....ఒకరోజు, అంటే పెళ్లి రేపనగా నేనూ, మానాన్నా సినిమాకి వెళ్ళాం ఎవరో భార్యాభర్త లిద్దరు నావెనక కూర్చున్నారు. నేను వెనక్కు తిరిగి చూశాను ఆవిడకి ఎలకతోకంతే ఉంది జుట్టు, అది చూసి నేను నవ్వాను.

"తర్వాత సినిమానించి వచ్చాక ఏదో తేలిగ్గా అనిపించి చూసుకున్నాను. చూస్తే నాజడలో అడుగుభాగం కనిపించలేదు నాకాశ్చర్యం యిప్పటికీనూ. ఆవిడే కత్తిరించి ఉంటుంది."

"సరే గాని, ఆవిడ మొగుడికి మీసాలున్నాయా?"

"ఆ"

"ఇంకేం అయితే? సినిమా చూస్తూన్నంతసేపూ మీసాలెక్కడ పెరిగిపోతాయో అని చెప్పి, ఆయన కత్తెరజేబులో వేసుకుని ఉంటాడు అది ఆవిడకి యిచ్చి ఉంటాడు." అన్నాను.

"అయితే మళ్ళా వీకింత జుట్టెలావచ్చిందమ్మా" అంది పద్మ తన జడ చూసుకుంటూ.

"దేముడిచ్చాడు," అంది మా ఆవిడ.

"దేముడివ్వలేదు. మన దేహంలో మాంసకృత్తులు ఉంటాయే. మనం తినేవి వాటిమూలంగా వస్తుంది." అన్నా నేను.

"ఛీ, మాంసం. గింసం తింటామంటారు" అంది విసురుగా మా ఆవిడ వంటింట్లోకి వెళుతూ.

మర్నాడు పేపర్లో పెద్దపెద్ద అక్షరాల్లో యిలా పడింది:

'లాస్ట్, లాస్ట్.

'అమూల్య ప్రేమచిహ్నమైన శిరోజం.'

దీనిని కనుగొన్నవారు గొప్ప బహుమతులియ్యబడుదురు.

ఇటు:
భగ్నప్రేమజీవి
పోస్టుబాక్సు. 00

ఇది చూసి మా ఆవిడ, "ఆ పార్సెల్‌లో నెక్‌లెస్ లేకపోతేపోయింది గాని, దీనికి బహుమతిగా నన్నా నెక్‌లెస్ తేండి" అంది.

(ఒక ఆంగ్లకథ చదివేక)